తెలుగు దినపత్రిక

RNI/PRGI : TGTEL/26/A2468

త్రినేత్ర

ట్రూత్‌లైన్

నిజం నిక్కచ్చిగా.. నిరంతరం

రిపోర్టర్లు కావలెను

తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

రెండు తెలుగు రాష్ట్రాల్లో -
త్రినేత్ర ట్రూత్‌లైన్ తెలుగు దిన పత్రికలో

జిల్లా బ్యూరో, జిల్లా స్టాఫ్- డివిజన్ అసెంబ్లీ ఇంఛార్జీలు
మండల రిపోర్టర్ కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబరు

94419 29000

సంపుటి : 01 సంచిక : 205 ఎడిటర్ : పెరిక అభిలాష్ ఆదివారం 15-11-2026 పేజీలు : 4 వెల: రూ.2

www.youtube.com/@Thrinethra Truthlinenews | thrinethratruthline_news | Thrinethra Truthline News | www.epaperthrinethratruthline.co.in/

కోపం, ద్వేషం వద్దు..



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:

హైదరాబాద్ వేదికగా జరిగిన అంతర్జాతీయ 'భారత్ సమ్మిట్-2026' ముగింపు సమావేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు గుప్పిస్తూ, దేశ రాజకీయ పరిస్థితులపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దశాబ్దకాలంగా దేశవ్యాప్తంగా ఫాసిస్టు విధానాలపై చర్చ జరుగుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 2014లో దేశంలో జరిగిన ఎన్నికలు గతంలో ఎప్పుడూ చూడని విధంగా పూర్తిగా విభిన్నంగా జరిగాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఆనాడు మిలియన్ల కొద్దీ డబ్బు రాజకీయాల్లోకి వచ్చిందని, కేవలం డబ్బు ప్రభావమే రాజకీయాలను పూర్తిగా మార్చివేసిందని ఆయన ఆరోపించారు. ఆ రోజు నుంచే దేశంలో ప్రజాస్వామ్యం నిర్వీర్యం అయిపోయిందని, దేశ రాజకీయాలు పూర్తిగా బ్రష్టుపట్టాయని రాహుల్ గాంధీ విమర్శించారు.

వ్యవస్థల పనితీరుపై ఆరోపణలు..

ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అదానీ బిలియనీర్ అయ్యారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రస్తుతం మోడీ, అదానీ మాత్రమే దేశాన్ని ఆక్రమిస్తున్నారని, దేశంలోని వ్యవస్థలన్నీ వారి చేతుల్లోనే ఉండి, వారి ఆదేశాలకు అనుగుణంగా నే పనిచేస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకే తాను కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశానని రాహుల్ గాంధీ గుర్తుచేశారు. తమ రాజకీయ పోరాటానికి సత్యం, అహింసే ప్రధాన ఆయుధాలని ఆయన స్పష్టం చేశారు. హింస, ద్వేషం, కోపంతో ఏదో సాధించలేమని పేర్కొన్న రాహుల్ గాంధీ, దేశంలో జరుగుతున్న విద్వేష రాజకీయాలను ప్రేమతోనే జయిస్తామని పిలుపునిచ్చారు.

ప్రేమతోనే సాధిస్తాం: రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

రాహుల్ గాంధీ మాటే మాకు ఆదేశం..

సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:



తెలంగాణలో గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిగ్ వర్కర్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 2023లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 4,000 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసిన రాహుల్ గాంధీ పేదల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని సీఎం గుర్తుచేశారు. ఆ పాదయాత్రలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో గిగ్ వర్కర్లు రాహుల్ గాంధీని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారని తెలిపారు. నాడు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిగ్ వర్కర్ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకువస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. 'గాంధీ కుటుంబం ఒకసారి మాట ఇస్తే కచ్చితంగా నిలబెట్టుకుంటుంది. రాహుల్ గాంధీ మాట ఇస్తే అది సువర్ణాక్షరాలతో లిఖించినట్లే.. ఆయన మాటే మాకు ఆదేశం' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.(మిగతా 2లో..)

2027 సెప్టెంబర్ వరకు ఎల్ నినో ప్రభావం..

భారత్‌ను హై రిస్క్ జోన్‌లో చేర్చిన డబ్ల్యూహెచ్ఓ



జాతీయం:

రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, తీవ్రమైన ఎండలు, కరవు పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక హెచ్చరికలు జారీ చేసింది. 2027 సెప్టెంబర్ వరకు ప్రపంచవ్యాప్తంగా 'ఎల్ నినో' ప్రభావం కొనసాగే అవకాశం ఉందని స్పష్టం చేసిన డబ్ల్యూహెచ్ఓ.. ఈ ప్రభావానికి తీవ్రంగా గురయ్యే 'హై రిస్క్ జోన్' (అధిక ముప్పు ఉన్న దేశాల జాబితా)లో భారత్‌ను చేర్చింది. ఎల్ నినో పరిస్థితుల కారణంగా దేశంలో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వడంతో పాటు వర్షపాతంలో తీవ్ర హెచ్చుతగ్గులు చోటుచేసుకునే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల వేసవిలో వడగాల్పులు, తాగునీటి ఎద్దడి, వ్యవసాయ ఉత్పత్తులపై ప్రభావం పడటమే కాకుండా.. వాతావరణ మార్పుల వల్ల ప్రబలే ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో రాబోయే కాలంలో ఎదురయ్యే వాతావరణ, ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

"అది 'భారత్ సమ్మిట్' కాదు.. భారత వ్యతిరేక సమ్మిట్"

: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన, గిగ్ వర్కర్ల ర్యాలీ నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం ఉదయం 6 గంటల నుంచే తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా గృహనిర్బంధం (హౌస్ అరెస్ట్) చేశారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. తనతో పాటు తెలంగాణలోని అనేక మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉదయం నుంచే పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారని తెలిపారు. ప్రధానంగా రెండు అంశాలపై రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనను బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతోందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'ను బీజేపీ వ్యతిరేకిస్తోందని, అది'భారత వ్యతిరేక సమ్మిట్' లాగా ఉందని ఆయన ఆరోపించారు. ఈ సదస్సుకు హాజరవుతున్న ప్రతినిధులు గతంలో భారతదేశానికి, భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా అభిప్రాయాలు వ్యక్తం చేసినవారని ఆయన విమర్శించారు.

(మిగతా 2లో..)

'ప్రజల ఉసురు పోసుకుంటోన్న ప్రభుత్వం'..

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలపై ఈటల తీవ్ర విమర్శలు!



(త్రినేత్ర ట్రూత్‌లైన్), హైదరాబాద్:

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రతిష్టను దిగజార్చేలా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ప్రజల ఉసురు పోసుకుంటోందని మండిపడ్డారు.

రాహుల్ గాంధీ పై ఘాటు విమర్శలు..


రాహుల్ గాంధీ మాటలు, పద్ధతి చూస్తుంటే కాంగ్రెస్ పార్టీకి ఇంత చిల్లర వ్యక్తి నాయకత్వం వహిస్తున్నారా అనిపిస్తోందని ఈటల ఎద్దేవా చేశారు. త్యాగాల పునాదుల మీద నిర్మితమైన భారత దేశ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా విదేశీ గడ్డపై ఎన్నికల వ్యవస్థను, సుప్రీంకోర్టును రాహుల్ అపహాస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచుగడ్డల్లో ప్రాణాలకు తెగించి పోరాడే సైనికులను కించపరుస్తూ మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. దేశంలో నిజంగా ప్రజాస్వామ్యం లేకుంటే రాహుల్ గాంధీ పార్లమెంట్ వరకు పాదయాత్ర చేయగలిగేవారా? అని ప్రశ్నించారు. ప్రధాని కావాలనే ఆశలు సన్నగిల్లడంతో నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్ మాదిరిగా దేశంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఎంతమందితో కలిసినా ప్రధాని కాలేరని జోస్యం చెప్పారు.

(మిగతా 2లో..)

గిగ్ వర్కర్ పథకం ప్రారంభం..

రూ.5 లక్షల ప్రమాద బీమా: సీఎం రేవంత్ రెడ్డి

(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:



తెలంగాణలోని గిగ్ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల జీవిత బీమా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని, శనివారం హైదరాబాద్‌లోని జయభేరీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి 'తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం' విధివిధానాలను లాంఛనంగా ప్రారంభించారు.

గిగ్ వర్కర్ల కష్టానికి చట్టబద్ధమైన గుర్తింపు:

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..

(మిగతా 2లో..)

'తెలంగాణ ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో రాహుల్ పర్యటన'..

వీటికి సమాధానం ఏదంటూ ఎక్స్‌లో కేటీఆర్ ప్రశ్నలు



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయహస్తం'లోని హామీల అమలు తీరును ప్రశ్నిస్తూ కేటీఆర్ శనివారం సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. తెలంగాణ ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ.. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలపై ప్రజలు అడుగుతున్న సాధారణ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

రూ.లక్ష కోట్ల హామీలు ఏమైయ్యాయి?:

వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.1,00,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, మూడేళ్లలో రూ.5,000 కోట్ల కంటే తక్కువ నిధులే ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి ఒక్క శాతం కూడా అమలు చేయలేదని (సున్నా) విమర్శించారు. పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అంబేద్కర్ అభయహస్తం కింద రూ. 12 లక్షలు అందిస్తామని, అలాగే ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు 31 శాతం వాటా కల్పిస్తామని ఇచ్చిన హామీల అమలు 'సున్నా' అని దుయ్యబట్టారు.

కాంగ్రెస్ ద్రోహుల జాబితాకు అంతే లేదు:

365 రోజుల్లోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రాజీవ్ యువ వికాసం అమలు చేస్తామని హామీ ఇచ్చి.. కేవలం 10 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, యువ వికాసం జాడే లేదని(మిగతా 2లో..)

రాహుల్ గాంధీ మాటే మాకు ఆదేశం..

(మొదటిపేజీ తరువాయి)

గిగ్ వర్కర్లకు కల్పించిన ప్రధాన ప్రయోజనాలు..

ఎన్నో త్యాగాలు చేసిన గాంధీ కుటుంబ వారసుడిగా రాహుల్ గాంధీ చేతుల మీదుగా గిగ్ వర్కర్స్ చట్టం అమల్లోకి రావడం ఎంతో సంతోషకరమని సీఎం అన్నారు. ఈ చట్టం ద్వారా గిగ్ వర్కర్లకు ప్రభుత్వం కల్పించిన రక్షణ చర్యలను ఆయన వివరించారు.ప్రమాద బీమా: గిగ్ వర్కర్లకు రూ.లక్షల ప్రమాద బీమా సౌకర్యం.ఆరోగ్యశ్రీ పెంపు: వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు.ప్రత్యేక బోర్డు: సంక్షేమం కోసం ప్రత్యేకంగా 'గిగ్ వర్కర్స్ బోర్డు' ఏర్పాటు. ఈ నూతన చట్టం గిగ్ వర్కర్లకు అన్ని విధాలుగా పూర్తి రక్షణ కల్పిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు. ఈ ప్రభుత్వం గిగ్ వర్కర్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేస్తూ, రాష్ట్రంలోని గిగ్ వర్కర్లందరి తరపున రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

"అది 'భారత్ సమ్మిట్' కాదు.. భారత వ్యతిరేక సమ్మిట్"

(మొదటిపేజీ తరువాయి)

అలాగే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులు, విద్యార్థులకు రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు హామీ ఇచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలు, గ్యారంటీలలో ఏ ఒక్కదానినీ అమలు చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. ఈ రెండు ప్రధాన కారణాలతోనే రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకుంటూ నిరసన తెలియజేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు స్పష్టం చేశారు.

గిగ్ వర్కర్ పీథకం ప్రారంభం..

(మొదటిపేజీ తరువాయి)

గిగ్ వర్కర్ల కష్టానికి తగిన చట్టబద్ధమైన ఆదాయం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గిగ్ వర్కర్లు రాహుల్ గాంధీని కలిసి తమకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు లేవని తమ బాధలు చెప్పుకున్నారని, వారికి తప్పకుండా న్యాయం చేస్తామని నాడు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇవాళ రాహుల్ గాంధీ చేతుల మీదుగానే ఈ చారిత్రాత్మక గిగ్ వర్కర్ల చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక్కసారి మాటిస్తే మట్టిలో కలిసినా మాట తప్పరు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ" అని సీఎం ఉద్ఘాటించారు. వివిధ రంగాలకు చెందిన ఎంతోమంది అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు.

ఉత్సాహంగా సాగిన గిగ్ వర్కర్ల బైక్ ర్యాలీ:

అంతకుముందు శిల్పకళా వేదిక నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు గిగ్ వర్కర్లతో భారీ బైక్ ర్యాలీ ఉత్సాహంగా కొనసాగింది. ఈ ర్యాలీలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. అనంతరం జయభేరీ గ్రౌండ్స్‌లో రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతో నేరుగా ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలు, డిమాండ్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

'తెలంగాణ ఖజానా ఖర్చుతో హైదరాబాద్‌లో రాహుల్ పర్యటన'..

(మొదటిపేజీ తరువాయి)

కేటీఆర్ ఎద్దేవా చేశారు. విద్యార్థులకు రూ.5 లక్షల విలువైన 'విద్యా భరోసా కార్డు' అందిస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక్క కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మైనారిటీ సంక్షేమానికి రూ.4,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి, రూ.1,000 కోట్ల కంటే తక్కువ నిధులే విడుదల చేశారని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ చేసిన ద్రోహాల జాబితాకు అంతే లేదని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

'ప్రజల ఉసురు పోసుకుంటోన్న ప్రభుత్వం'..

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ చరిత్రంతా అవినీతి, అరాచకమే..

నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పటి మిలట్రీ వ్యాన్ల కొనుగోళ్ల నుంచి సొంత కేబినెట్ మంత్రులను జైలుకు పంపే వరకు కాంగ్రెస్ చరిత్రంతా కుంభకోణాలమయమని ఈటల విమర్శించారు. బాంబు పేలుళ్లు, రాష్ట్ర ప్రభుత్వాల కూల్చివేతలు జరిగింది కాంగ్రెస్ హయాంలోనేనని గుర్తు చేశారు. మోదీ పాలనలో ఏ ఒక్క రాష్ట్రంలోనైనా రాష్ట్రపతి పాలన విధించారా? అని నిలదీశారు. ఒకప్పటిలా ప్రపంచ బ్యాంకు అప్పుల కోసం చూడకుండా, అమెరికా ఆంక్షలను సైతం లెక్కచేయకుండా మోదీ నాయకత్వంలో భారత్ అగ్రరాజ్యాల సరసన నిలబడిందని కొనియాడారు.

తెలంగాణ పాలన, హైడ్రా కూల్చివేతలపై ఫైర్..

కర్ణాటకలో 30 శాతం కమిషన్ల ప్రభుత్వం నడుస్తుంటే, తెలంగాణలో 15 శాతం కమిషన్ ఇవ్వకపోతే ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వడం లేదని ఈటల ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రజల కళ్లలో మట్టికొట్టారని, కాలేజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా సమ్మిట్ల పేరుతో కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా కూల్చివేతలపై స్పందిస్తూ.. పేదలను భయపెట్టడానికి, బ్లాక్ మెయిల్ చేయడానికి హైడ్రాను తెచ్చారని ఆరోపించారు. ఫాక్స్ సాగర్‌లో మునిగే భూములు కాకపోయినా, ఎల్ఆర్ఎస్ ఉన్నప్పటికీ కనీసం నోటీసులు లేకుండా పేదల ఇళ్లను కూల్చివేయడం దారుణమన్నారు. కోర్టుల స్టే ఉత్తర్వులను కూడా పట్టించుకోకుండా హైడ్రా వ్యవహరిస్తోందని, ఈ విషయంలో హైకోర్టు న్యాయమూర్తులు జోక్యం చేసుకుని ప్రజల ఆస్తులను కూల్చిన వారిపై ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. హీరో నాగార్జునకు సంబంధించిన భవనాన్ని కూల్చిన దానికంటే ఎక్కువ లబ్ధి చేకూర్చారని, ఆ వివరాలన్నీ త్వరలోనే బయటపెడతామని సంచలన వ్యాఖ్యలు చేశారు. సరైన పరిహారం ఇచ్చి మూసీ అభివృద్ధి చేసుకోవాలి తప్ప, కనీసం జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్న ప్రభుత్వం ఇలాంటి నియంతృత్వ చర్యలకు పాల్పడటం తగదన్నారు. రేవంత్ రెడ్డి తీరు చూస్తుంటే రాష్ట్రంలో మరో 20 ఏళ్ల వరకు కాంగ్రెస్ మొలవకుండా ఆయనే చేస్తున్నారని, ఏం చేసినా మళ్ళీ కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాదని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

టీఆర్ఎస్ అంటే "తెలంగాణ రేవంత్ సైన్యం"..

కవిత పార్టీపై ఆర్ఎస్పీ సంచలన వ్యాఖ్యలు



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:

కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ పార్టీపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి కొన్ని అనుబంధ సంఘాలు ఉంటాయని యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఇలా అనేక అనుబంధ సంస్థలు ఉంటాయని అన్నారు. టీఆర్ఎస్ కూడా అలాంటి అనుబంధ సంస్థనే అని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ అంటే తెలంగాణ రక్షణ సేన కాదని, తెలంగాణ రేవంత్ సైన్యం అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిపై ఈగ కూడా వాలకుండా కంటికి రెప్పలా కాపాడుతున్న సైన్యం తెలంగాణ రక్షణ సేన అని, దాని నాయకురాలు కవిత అని ఎద్దేవా చేశారు. మల్లన్న సాగర్ భూకంపం వచ్చే ప్రాంతంలో కట్టారని కవిత చెప్పారని, ఆమె చదువుకున్నది కంప్యూటర్ ఇంజనీరింగ్ కానీ జియాలజిస్ట్ కాదన్నారు.ఆమె ఇరిగేషన్ డిజైనింగ్ లో కూడా నిపుణులు కాదన్నారు. ఎన్ జీఆర్ పై రిపోర్ట్ తీసుకువచ్చి మల్లన్నసాగర్ లో 1923లో భూకంపం వచ్చిందని చెబుతున్నారని, భూమిని రిపేర్ చేసి కట్టాలని చెబుతున్నారన్నారు. అలా రిపేర్ చేసి కట్టేందుకు అదేమైనా రేవంత్ సోదరుల భూమినా అని ప్రశ్నించారు. సెంట్రల్ వాటర్ కమీషన్, జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నుండి పర్మిషన్ తీసుకున్న తరవాతనే అక్కడ రిజర్వాయర్ కట్టారని చెప్పారు. తాను 26ఏళ్ల పాటు పోలీస్ ఆఫీసర్‌గా పనిచేశానని, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వాళ్లు ఇచ్చిన రిపోర్టులు కవిత చేతిలోకి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అవి నేరుగా సీఎం వద్దకే వెళతాయని.. కవితకు ఆ రిపోర్టులు రేవంత్ ఇస్తేనే వచ్చాయా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డే స్క్రిప్ట్ ఇచ్చి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టులు ఇచ్చి కవితను మాట్లాడాలని చెప్పారన్నారు. ఈ నెల 19న సిద్దిపేటకు పోయి ఇంట్లో మనిషి కవితే మాట్లాడిందని చెప్పి, రేవంత్ రెడ్డి ఆమె చెప్పిందే మాట్లాడుతాడన్నారు. నిత్యం అబద్ధాలు చెప్పే కవిత మరో పచ్చి అబద్ధం చెప్పి దొరికిపోయిందని, హరీష్ రావు మీద చర్యలు తీసుకోవాలని ఎన్ఐఎమ్ఎస్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తనకు లేఖ రాసినట్టు కవిత ఒక నకిలీ ఉత్తరం చూపించిందన్నారు. అసలు ఎన్ఐఎమ్ఎస్ ఆసుపత్రిలో పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అనేదే లేదని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏం జరగబోతుందో రేవంత్ రెడ్డికి ఎలా తెలుసని ప్రశ్నించారు? సిట్ అధికారుల వద్ద ఉండాల్సిన ఛార్జ్ షీట్ రేవంత్ రెడ్డి దగ్గరకు ఎలా వెళ్లిందని అన్నారు. మీరు కావాలనే ఛార్జ్ షీట్‌లో కొందరి పేర్లను చేర్చుతున్నారా అని ప్రశ్నించారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన వేములవాడ పోలీసులు

ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది



(త్రినేత్ర ట్రూత్‌లైన్) వేములవాడ :

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు ఈరోజు వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేకసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా వేములవాడ డీఎస్పీశ్రీనివాసులుమాట్లాడుతూవేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇతర దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. శాపనార్థాలు పెట్టడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం,శుభకార్యాలవద్ద అక్రమ వసూళ్లకుపాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలపై ఫిర్యాదులు అందితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీవెంకటేశ్వర్లుమాట్లాడుతూట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖఎల్లప్పుడూఅందుబాటులోఉంటుందని తెలిపారు. వారి గౌరవానికి భంగం కలిగించేలా ఎవరైనా ప్రవర్తించినా, వేధించినా, దూషించినా లేదా ఉపాధి, సంక్షేమానికి సంబంధించిన సమస్యలు ఎదురైనా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా తమ సమస్యలను తెలియజేసి న్యాయం పొందవచ్చని తెలిపారుట్రాన్స్‌జెండర్లను ఎవరైనావేధించినా,అవమానించినా లేదా వారి హక్కులకు భంగం కలిగించినా ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్ యాక్ట్2019ప్రకారంచట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈసమావేశంలో వేములవాడ పట్టణ సి.ఐ వీరప్రసాద్,రూరల్ సి.ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాశిబుగ్గ ముదిరాజ్ సంఘం నాయకులను కలిసిన గుండు సుధారాణి

పెద్దమ్మ గుడి నిర్మాణానికి సహకరిస్తానని హామీ

గుండు సుధారాణిని శాలువాతో సత్కరించిన సంఘం నాయకులు

బిల్లా శివశంకర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వక సమావేశం



(త్రినేత్ర ట్రూత్‌లైన్)
వరంగల్:

కాశిబుగ్గ ముదిరాజ్ సంఘం నాయకులతో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ గుండు సుధారాణి శనివారం మర్యాదపూర్వకంగా నమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బిల్లా శివశంకర్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. స్థానికంగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు, సామాజిక అంశాలపై నాయకులు ఆమెతో చర్చించారు. అనంతరం కాశిబుగ్గలోని పెద్దమ్మ గుడి నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని సంఘం నాయకులు గుండు సుధారాణి దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ నిర్మాణం పూర్తయ్యేందుకు సహకరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆమె పెద్దమ్మ గుడి నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇవ్వడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు బయ్య స్వామి, ప్రియాంక గాంధీ ఆల్ ఇండియా సంఘటన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బిల్లా శ్రీకాంత్, కాశిబుగ్గ అధ్యక్షుడు బిల్లా శివశంకర్, నాయకులు బయ్య సమ్మయ్య, కేశబోయిన దేవేందర్, కోడారి నవీన్, షెల్కపల్లి రాజు, దేగల శ్రీనివాస్, కేశబోయిన పవన్, కేశబోయిన రాహుల్, రాజు, షర్రీతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు పూర్ణచందర్, పాలకుర్తి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని పరామర్శించిన వేములవాడ డాక్టర్స్ బృందం

22వ వార్డు కౌన్సిలర్ ఇప్ప పూలమమత అజయ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

(త్రినేత్ర ట్రూత్‌లైన్),వేములవాడ :



వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని వేములవాడ డాక్టర్స్ బృందం, 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత -అజయ్, వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం గౌరవ అధ్యక్షులు నామాల పోచెట్టి, అధ్యక్షులు కోయినేని బాలయ్య ఈరోజు పరామర్శించడం జరిగింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ త్వరగా కోలుకోవాలని వారు కోరుకున్నారు వారికి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు ఈ పరామర్శ కార్యక్రమంలో డాక్టర్ నామాల ప్రదీప్, డాక్టర్ కోయినేని రాజేందర్, డాక్టర్ పరశురాం, డాక్టర్ సందీప్ రెడ్డి, డాక్టర్ అనంద రెడ్డి, డాక్టర్ మురళీధర్ రావు, ఆకుల వేణు, 22 వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల మమత- అజయ్, వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘం గౌరవ అధ్యక్షులు నామాల పోచేట్టి, కోయినేని బాలయ్య పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలి!

నల్లగొండ, నవంబర్ 14 (త్రినేత్ర ట్రూత్‌లైన్ ప్రతినిధి):తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కారు ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు వైద్యం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ ఘటనలో కుట్ర కోణం ఉందనే అనుమానాలను నివృత్తి చేసేందుకు డీజీపీ స్థాయి అధికారితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.మల్లన్నకు తక్షణమే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర పూర్తయ్యే వరకు పోలీసు శాఖ ద్వారా పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.అనాజిపురం వద్ద జరిగిన ప్రమాద ఘటనను నిరసిస్తూ టీఆర్పీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రమాదానికి బాధ్యులైన వారిపై పక్షపాతం లేకుండా క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన మహిళ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



వనస్థలిపురంలో 'హే క్రాఫుల్స్' ఘనంగా ప్రారంభం

ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



(త్రినేత్ర ట్రూత్‌లైన్) వనస్థలిపురం: ఆహార ప్రియులకు సరికొత్త డెజర్ట్ రుచులను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'హే క్రాఫుల్స్'హొహొనూతన అవుట్‌లెట్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. యువ పారిశ్రామికవేత్తలు గంగ విరాజ్, శాలిని, సాయికిరణ్ ఫౌండర్లు మరియు ఓనర్లుగా నెలకొల్పిన ఈ సంస్థను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... నేటి యువత ఉద్యోగాల కోసమే ఎదురుచూడకుండా, వినూత్న ఆలోచనలతో వ్యాపార రంగంలోకి అడుగుపెడుతూ ఇతరులకు ఉపాధి కల్పించడం అభినందనీయమన్నారు. నాణ్యమైన, 100% ఎగ్‌లెస్ వంటకాలను అందుబాటులోకి తెచ్చిన ఫౌండర్లకు శుభాకాంక్షలు తెలిపారు. 'స్వీట్ థింగ్స్, హ్యాపియర్ పీపుల్' అనే నినాదంతో అన్ని వర్గాల ప్రజలకు నచ్చే విధంగా సరసమైన ధరల్లోనే రుచికరమైన వంటకాలను అందించడం విశేషమని కొనియాడారు. ఫౌండర్లు గంగ విరాజ్, శాలిని, సాయికిరణ్ మాట్లాడుతూ... తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ముఖ్య అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. 100% ఎగ్‌లెస్ (శాఖాహార) క్రాఫుల్స్, వాఫుల్స్, మిల్క్‌షేక్స్‌తో పాటు వివిధ రకాల ఎక్స్‌ట్రా టాపింగ్స్‌ను అత్యంత నాణ్యతతో అందిస్తున్నామని చెప్పారు. 'లవ్, ఈట్, రిపీట్' అనే ట్యాగ్‌లైన్‌కు తగ్గట్టుగా కస్టమర్లకు అత్యుత్తమ రుచి, సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వివరించారు.ఈహొహొకార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నల్లగొండలో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు -- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ, నవంబర్ 14 (త్రినేత్ర ట్రూత్‌లైన్ ప్రతినిధి):గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, యువత పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌తో కలిసి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగకరమని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి, యువతకు అవసరమైన సేవలు అందించేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఏ. హఫీజ్ ఖాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జి బాలమ్మ, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అఫ్రోజ్ అలీ అమీర్, ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో ఎం. గోనారెడ్డి, కార్పొరేటర్ మామిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్: భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని శనివారం బోడుప్పల్‌లోని నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం. గోపాల్ రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వర్, ఆర్ అండ్ హెచ్ఓడ్స్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి హాజరయ్యారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేశ్వరి మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. పిల్లల్లో దాగి ఉన్న నృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ వేషధారణలు, నృత్యాలు, పాటలు, నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు సైతం ప్రత్యేకంగా స్వీట్లు పంపిణీ చేయడంతోపాటు నాటికలు ప్రదర్శించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి

నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి -- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

నల్లగొండ, నవంబర్ 14 (త్రినేత్ర ట్రూత్‌లైన్ ప్రతినిధి):జిల్లాలో పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు శిక్ష పడేలా పక్కా ఆధారాలు సేకరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు పురోగతి, శాంతిభద్రతల పరిరక్షణపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో నాణ్యమైన, శాస్త్రీయ దర్యాప్తు చేపట్టాలని, నిర్ణీత కాలపరిమితిలో కేసులను పరిష్కరించాలని సూచించారు. దర్యాప్తులో ఈ-సాక్ష్య యాప్, సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వ్యవస్థలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆదేశించారు.పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, బీట్ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని తెలిపారు. పట్టణాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటును విస్తరించడంతో పాటు ఇప్పటికే ఉన్న కెమెరాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు.ఎబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ఇసుక అక్రమ మైనింగ్, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.



పనిచేస్తున్న సంస్థకే కన్నం.. ఎయిర్‌టెల్ ఇంజినీర్ల ముఠా గుట్టురట్టు!

రూ.1.62 కోట్ల విలువైన ఆర్ఆర్‌యూ యూనిట్ల చోరీ.. తొమ్మిది మంది అరెస్ట్

తెలుగు రాష్ట్రాల్లో 38 కేసుల్లో ప్రమేయం.. రూ.15 లక్షల నగదు, వాహనాలు స్వాధీనం

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్


నల్లగొండ, నవంబర్ 14, త్రినేత్ర ట్రూత్‌లైన్, ప్రతినిధి:ఖరీదైన ఎయిర్‌టెల్ మొబైల్ టవర్ల రేడియో రిమోట్ యూనిట్ల (ఆర్ఆర్‌యూ)ను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠాను నల్లగొండ సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. పనిచేస్తున్న సంస్థలోనే ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బందిగా కొనసాగుతూ తమకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేసి చోరీలకు పాల్పడిన తొమ్మిది మందిని అరెస్టు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 38 చోరీ కేసుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సుమారు రూ.1.62 కోట్ల విలువైన ఆర్ఆర్‌యూ యూనిట్లను అపహరించినట్లు గుర్తించారు. నిందితుల నుంచి రూ.25 లక్షల విలువైన మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, రూ.15 లక్షల నగదు, ఎనిమిది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ప్రత్యేక బృందాలతో గాలింపు.. నిందితుల గుర్తింపుజిల్లాలోని పలు ప్రాంతాల్లో మొబైల్ టవర్లకు చెందిన ఆర్ఆర్‌యూ యూనిట్ల చోరీలు వరుసగా చోటుచేసుకోవడంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రత్యేక దృష్టి సారించారు. సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్‌రెడ్డి పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, చోరీలకు పాల్పడుతున్నది బయటి వ్యక్తులు కాదని, సంస్థలో పనిచేస్తున్న సిబ్బందేనని గుర్తించారు.ఈ ముఠాలో ముగ్గురు ఇంజినీర్లు, నలుగురు రిగ్గర్లు, ఒక డ్రైవర్, గతంలో అదే సంస్థలో పనిచేసిన మరో ఉద్యోగి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.వాహన తనిఖీల్లో తొమ్మిది మంది పట్టివేతనవంబర్ 14న నల్లగొండ రూరల్ పోలీసులు గిగిరకలబావిగూడెం శివారులోని చింతచెట్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో రెండు కార్లు, ఒక ద్విచక్ర వాహనంపై వచ్చిన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో కాంచనపల్లి గ్రామంలో ఆర్ఆర్‌యూ యూనిట్ల చోరీకి వెళ్తున్నట్లు వారు వెల్లడించారని పోలీసులు తెలిపారు.మరోవైపు త్రిపురారం పోలీసులు బాబా సాయిపేట వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో గతంలో నేరాలకు పాల్పడినట్లు నమోదైన రమావత్ సుమన్ కూడా ఉన్నట్లు గుర్తించారు. విచారణలో గతంలో జరిగిన ఆర్ఆర్‌యూ చోరీల వివరాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

అరెస్టయిన తొమ్మిది మంది వీరే1. నకిరేకంటి స్వర్ణకుమార్ (32) -- సైట్ ఇంజినీర్, దామరచర్ల.2. భూక్యా బాలు (33) -- సైట్ ఇంజినీర్, నల్లగొండ.3. శ్రీకాంత్‌రెడ్డి (35) -- ఎయిర్‌టెల్ ఇంజినీర్, కోదాడ.4. రమావత్ సుమన్ -- గతంలో ఎయిర్‌టెల్ సంస్థలో ఉద్యోగి, ధీరావత్ తండా.5. లకావత్ రాములు (52) -- గతంలో ఎయిర్‌టెల్ రిగ్గర్, మేళ్లచెరువు.

6. జక్కుల నితీష్‌కుమార్ (24) -- కారు డ్రైవర్, కనగల్ మండలం.7. పెంటమల్ల మహేష్ (24) -- ఎయిర్‌టెల్ రిగ్గర్, నేరేడుచర్ల.8. భీమనపల్లి రవి (34) -- సెల్ టవర్ సాంకేతిక నిపుణుడు, మిర్యాలగూడ.9. అంగోతు తిరుపతి (39) -- ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ రిగ్గర్, మేళ్లచెరువు.చోరీలకు పాల్పడిన తీరుతక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించి విలాసవంతమైన జీవితం గడపాలనే ఆశతో నిందితులు ఈ చోరీలకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. తమకు పరిచయం ఉన్న మొబైల్ టవర్లలోని ఖరీదైన ఆర్ఆర్‌యూ యూనిట్లను లక్ష్యంగా చేసుకున్నారు. రాత్రి వేళల్లో టవర్ల వద్దకు చేరుకుని యూనిట్లకు సంబంధించిన వైర్లను కత్తిరించి వాటిని అపహరించేవారని పోలీసులు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌లో విక్రయించి వచ్చిన డబ్బుతో కార్లు, ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేయడంతోపాటు విలాసాలకు ఖర్చు చేసినట్లు వెల్లడించారు.38 చోరీ కేసులు.. జిల్లాల వారీగా వివరాలు- నల్లగొండ -- 9

- మిర్యాలగూడ -- 16- దేవరకొండ -- 2- సూర్యాపేట -- 8- ఇతర జిల్లాలు -- 3మొత్తంగా 38 కేసుల్లో సుమారు రూ.1.62 కోట్ల విలువైన ఆర్ఆర్‌యూ యూనిట్లు చోరీకి గురైనట్లు పోలీసులు వెల్లడించారు.పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలుఈ కేసులను ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్‌రెడ్డి, త్రిపురారం ఎస్ఐ కె. నరేశ్, నల్లగొండ రూరల్ ఎస్ఐ, సీసీఎస్ ఎస్ఐ సురేశ్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుళ్లు విష్ణువర్ధన్ గిరి, పుష్పగిరి, ఫయాజ్, నాగరాజు, కానిస్టేబుళ్లు అస్రార్, సాయి, శివరాజు, నరేశ్‌లను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించి రివార్డులు ప్రకటించారు.సంస్థలో పనిచేస్తున్న సిబ్బందే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చోరీలకు పాల్పడిన ఈ వ్యవహారం టెలికాం రంగంలో భద్రతా పర్యవేక్షణ ప్రాధాన్యతను మరోసారి గుర్తుచేస్తోంది.







సాంకేతికతతో సాగు.. ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు

అట్టహాసంగా ప్రారంభమైన అగ్రిషో.. 125 వ్యవసాయ స్టాళ్ల ఏర్పాటు

నల్లగొండ, నవంబర్ 14 (త్రినేత్ర ట్రూత్‌లైన్ ప్రతినిధి):మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులు వ్యవసాయ పద్ధతులను మార్చుకోవాలని, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే పంటలను ఎంచుకోవాలని, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక సాగు పద్ధతులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.నల్లగొండలో 36వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభల సందర్భంగా శనివారం మూడు రోజులపాటు నిర్వహించే వ్యవసాయ ప్రదర్శన (అగ్రిషో)ను కలెక్టర్ బి. చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య రెడ్డి, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, అగ్రిషో కన్వీనర్ నంద్యాల నరసింహారెడ్డి తదితరులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నల్లగొండ జిల్లాలో సుమారు 15.50 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం ఉందని, ప్రజల్లో అధిక శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. రైతులు రైతు భరోసా, డ్రిప్, స్ప్రింక్లర్, ఆయిల్‌పామ్, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగుకు సంబంధించిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా సమష్టి సాగు, పంటల ప్రాసెసింగ్, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ చేపట్టి ఆదాయం పెంచుకోవాలని కోరారు.మేయర్ బుర్రి చైతన్య రెడ్డి మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ఆధునిక సాంకేతికతతో తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. రైతులకు ఉపయోగపడే నూతన విత్తనాలు, డ్రోన్లు, ఆధునిక యంత్రాలు, సాగు పద్ధతులను అగ్రిషోలో ప్రదర్శించడం అభినందనీయమన్నారు.మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన వ్యవసాయ ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి, పెట్టుబడి భారాన్ని తగ్గించాలని అన్నారు.అగ్రిషో కన్వీనర్ నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో సాగు ఖర్చులు తగ్గించి, పంటలకు విలువ జోడించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చన్నారు.



ప్రెగ్నెన్సీలో క్యూట్ లుక్.. సమంత ధరించిన ఈ ఫ్రాక్ ఖరీదు ఎంతో తెలుసా?

సమంత సింపుల్ లుక్‌లో కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె ధరించిన పింక్ రఫెల్డ్ మ్యాక్సీ డ్రెస్, సన్ గ్లాసెస్, చెప్పుల ధరలపై నెట్టింట చర్చ జరుగుతోంది. ఈ అవుట్‌ఫిట్ ఖరీదు వేల రూపాయల్లో ఉంటుందని ప్రచారం సాగుతోంది. మరోవైపు సమంతకు కవల ఆడపిల్లలు జన్మించారంటూ వచ్చిన వార్తలను ఆమె ఖండిస్తూ, తనకు ఇంకా డెలివరీ కాలేదని స్పష్టం చేసిందిప్రముఖ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం , అభినయంతో, అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. సమంత ప్రస్తుతం ప్రెగ్నెన్సీ సమయాన్ని ఎంజాయ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఒకవైపు తొమ్మిదో నెల గర్భంతో అమ్మ అని పిలిపించుకోవడానికి సిద్ధమవుతుండగా.. మరొకవైపు సోనీ విఝూలో తమిళ్ మాస్టర్ చెఫ్ కుకింగ్ సెలబ్రిటీ షో కి హోస్ట్ గా కూడా వ్యవహరిస్తోంది. దీనికి తోడు ఇటీవల తన బేబీ బంప్ ఫోటోలను షేర్ చేస్తూ డెలివరీకి సిద్ధమవుతున్నట్టు అభిమానులతో పంచుకున్న విషయం తెలిసిందే. ఇక అంతలోనే తాజాగా



మరో ఔట్ఫిట్ తో పార్లర్ నుండి బయటకు వస్తున్న ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేసింది. స్లీవ్ లెస్ ఫ్లేర్డ్ లెంతీ జార్జెట్ ఫ్రాక్ ధరించి పార్లర్ నుండి బయటకు వచ్చిన ఒక వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. ఈ వీడియో క్షణాల్లో సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో ఇందులో ఈమె ధరించిన అవుట్ ఫిట్ కాస్ట్ కూడా సోషల్ మీడియాలో అందరినీ ఆశ్చర్యపరిచింది.మరి సింపుల్ లుక్ లో క్యూట్గా కనిపించిన సమంత టాప్ టు బాటమ్ ధరించిన అవుట్ ఫిట్, పెట్టుకున్న గ్లాసెస్, ధరించిన చెప్పులు ఇలా ప్రతి వాటి ధర నెట్టింట వైరల్ గా మారింది. సమంత ధరించిన ఈ పింక్ రఫెల్డ్ మ్యాక్సీ డ్రెస్ ఖరీదు సుమారుగా రూ. 12,000 నుండి రూ. 35 వేల వరకు ఉంటుందని సమాచారం. ఇక అలాగే ఈమె పెట్టుకున్న సన్ గ్లాసెస్ ఖరీదు రూ. 10 వేల నుండి రూ. 35 వేల వరకు ఉండొచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక దీనికి కాంబినేషన్లో చక్కటి జుట్టీస్ ను పాదాలకు ధరించింది. వీటి విలువ సుమారుగా రూ. 3000 నుండి రూ. 12000 వరకు ఉండొచ్చని అంచనా. ఇక తన చేతిలో ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ ఉంది. దీని విలువ అక్షరాల రూ. 1,79,900. మొత్తానికి అయితే సింపుల్ లుక్ లో కనిపించినప్పటికీ ఈమె ధరించిన అవుట్ ఫిట్ కాస్ట్ చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు.

స్పైడర్-మ్యాన్ ఇమేజ్ దాటేసిన టామ్ హాలండ్!



'స్పైడర్ మ్యాన్' స్టార్ టామ్ హాలండ్‌కు క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ది ఒడిస్సీ' కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందట. ఈ సినిమాలో ఒడిస్సియస్ కుమారుడు టెలిమాకస్‌గా నటించిన ఆయన, సూపర్ హీరో ఇమేజ్‌కు మించి నటుడిగా ఎదిగేందుకు ఈ ప్రాజెక్ట్ తోడ్పడిందని తెలిపారు. నోలన్ నుంచి ప్రశంసలు అందుకోవడం మర్చిపోలేని అనుభూతి అని పేర్కొన్నారు. మరోవైపు ఫ్రెడ్ అస్టైర్ బయోపిక్‌లోనూ టామ్ టైటిల్ రోల్ పోషించనున్నారు.మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో -స్పైడర్-మ్యాన్- గా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న హాలీవుడ్ యంగ్ హీరో టామ్ హాలండ్. అప్పటి నుంచి టామ్ కెరీర్ దేదీప్య మానంగా సాగిపోతుంది. తాజాగా ఆస్కార్ విన్నింగ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన గ్రీక్ చిత్రం -ది ఒడిస్సీ- లో నటించడం టామ్ లో ఓ కొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపిందన్నారు. లండన్‌లో జరిగిన స్పెషల్ స్క్రీనింగ్ అనంతరం ఈ వ్యాఖ్యలు చేసారు. -సూపర్ హీరో ఇమేజ్‌కు మించి నాలో అసలైన నటుడిని వెలికితీసేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతగానో తోడ్పడింది.-క్రిస్టోఫర్ నోలన్ వంటి దిగ్గజ దర్శకుడితో కలిసి పనిచేయడం నా కల. ఆయన నుండి చిన్న అభినందన దక్కడం జీవితంలోనే మర్చిపోలేని అనుభూతినిచ్చింది. నాకు ఊహ తెలిసినప్పటి నుండి క్రిస్‌కు పెద్ద అభిమానిని. ఆయన సినిమాలో నటించడమే కాదు. ఆయన ఇంట్లో కూర్చుని సినిమా చూసి.. ఆయనతో శెభాష్ అనిపించుకోవడం నా తదుపరి ప్రయాణానికి ఓ అద్భుతమైన ఆరంభం. నటుడిగా నాకు ఇంతకుముందు ధైర్యాన్ని, నమ్మకాన్ని నాకు ఇచ్చారు. నోలన్ -నిర్మాత ఎమ్మా థామస్ నటీనటులను ప్రోత్సహించే తీరు అమోఘమని కొనియాడారు. ఈ చిత్రంలో ఒడిస్సియస్ కుమారుడు -టెలిమాకస్- పాత్రలో నటించిన టామ్ హాలండ్ సహనటులు , భార్య జెండాయా నుంచి కూడా ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు వెల్లడించారు. భారీ బడ్జెట్ యాక్షన్ చిత్రాలకే పరిమితం కాకుండా విభిన్నమైన కథలను ఎంచుకునే ధైర్యం -ది ఒడిస్సీ- ద్వారా లభించిందని అభిప్రాయపడ్డారు. ఈ సినిమా అందించిన విజయం కొత్త ఆత్మవిశ్వాసంతో తదుపరి ప్రాజెక్టులలోకి అడుగు పెడతానన్నారు అలాగే ఇదే ఏడాది టామ్ హాలండ్ మరో ఛాలెంజింగ్ రోల్‌కు సిద్ధమవుతున్నారు. ప్రముఖ డ్యాన్సర్, హాలీవుడ్ లెజెండ్ ఫ్రెడ్ అస్టైర్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కనున్న బయోపిక్‌లో టైటిల్ రోల్ పోషించనున్నారు. ఈ చిత్రానికి పాల్ కింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. దీంతో ఈ సినిమాపై ఇప్పటి నుంచే అంచనాలు మొదలయ్యాయి. ఏడాదిలో రెండు సినిమాలు బ్లాక్ బస్టర్ అవ్వడంతో? టామ్ మార్కెట్ కూడా రెట్టింపు అయింది. ప్రస్తుతం హాలీవుడ్ మార్కెట్ లో పోటీ తీవ్రంగా ఉంది. సీనియర్ హీరోలు సహా కొత్త తారలు కూడా మంచి ఇమేజ్ తో దూసుకుపోతున్నారు. ఆ చిత్రాల ప్రభావం భారతీయ మార్కెట్ పై కూడా బలంగా ఉంటోంది.

ఆర్సీ 17 కోసం రామ్ చరణ్ మేకోవర్!

రామ్ చరణ్-సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న '=జ17' కోసం చరణ్ కొత్త మేకోవర్‌పై దృష్టి పెట్టినట్లు సమాచారం. పాత్రకు తగ్గట్టుగా కండలు తిరిగిన శరీరాకృతి నుంచి లీన్ అండ్ స్టైలిష్ లుక్‌లోకి మారేందుకు ప్రత్యేక వర్కౌట్స్, డైట్ ప్లాన్‌ను అనుసరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. హెయిర్ స్టైల్, కాస్ట్యూమ్స్‌పై కూడా సుకుమార్ సూచనల మేరకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ -=జ17-లాక్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఇద్దరు ప్రాజెక్ట్ పై బిజీగా ఉన్నారు. -రంగస్థలం- తర్వాత ఇద్దరు మరోసారి జోడీ కట్టడంతో? అంచనాలు ఆకాశన్నంటుతున్నాయి. ఆ చిత్రాన్ని మించిన విజయాన్ని..తాజా పాన్ ఇండియా సినిమా ఫలితాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని పని చేయాల్సిన ప్రాజెక్ట్ కావడంతో? ఎంతో జాగ్రత్తగా ముందు కెళ్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రామ్ చరణ్ మేకోవర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టారు. పాత్ర డిమాండ్‌కు తగ్గట్టుగా శరీరాకృతిని.. హెయిర్ స్టైల్‌ను పూర్తిగా మార్చుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ మేకోవర్ వెనుక సుకుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు సమాచారం. కథా నేపథ్యం, పాత్ర స్వభావం ఎలా ఉండబోతుందనే దానిపై సుకుమార్ కొన్ని సూచనలు..సలహాలు ఇవ్వడంతో చరణ్ అందుకు తగ్గట్లు సిద్ధమ వుతున్నారు. గత చిత్రాల కోసం పెంచిన కండరాల శరీరాకృతిని పక్కన పెట్టి కొత్త సినిమా కోసం పూర్తిగా లీన్ అండ్ స్టైలిష్ లుక్‌లోకి మారుతున్నారు. దీనికోసం చరణ్ ప్రత్యేకమైన వర్కవుట్.. డైట్ ప్లాన్‌ను కూడా ఫాలో అవుతున్నట్లు సమాచారం. సుకుమార్ సినిమాల్లో హీరోల బాడీ లాంగ్వేజ్ ..గెటప్ ప్రత్యేకంగా.. రస్టిక్ అర్బన్ షేడ్స్‌లో ఉంటాయి. -రంగస్థలం-లో చిట్టిబాబు పాత్ర కోసం పూర్తిగా గ్రామీణ యువకుడిగా కనిపించిన చరణ్ కొత్త సినిమా కోసం మాత్రం మోడ్రన్.. నరికొత్త అప్పీయరెన్స్‌లో కనిపించబోతున్నారని తెలుస్తోంది. సుకుమార్ అందించిన గైడ్ లైన్స్ ప్రకారం కాస్ట్యూమ్స్, హెయిర్ స్టైల్, మేకప్ టెస్ట్‌లను ఇప్పటికే యూనిట్ పూర్తి చేసినట్లు సమాచారం. దీంతో చచరణ్ లుక్ పై ఆసక్తి అంకంతకు రెట్టింపు అవుతుంది. చరణ్ లుక్ ఎలా ఉంటుంది? అన్న దానిపై సోషల్ మీడియాలో చర్చ సైతం మొదలైంది. శ్రీశైలం =ముఎ - స్పైడర్-మ్యాన్ ఇమేజ్ దాటేసిన టామ్ హాలండ్! రంగస్థలం, పుష్ప గ్రామీణ నేపథ్యం కావడంతో? ఆర్సీ 17 మాత్రం ఆ రెండు చిత్రాలకు పూర్తి భిన్నంగా ఉంటుందని అంతా గెస్ చేస్తున్నారు. ఓ స్టైలిష్ చిత్రాన్నే మెగా అభిమానులకు అందిస్తారని ఆశీస్తున్నారు. మరి సుకుమార్ ఆ రకంగా ముందుకెళ్తున్నారా? మరేదైనా కొత్త ఫార్ములాతో ఉన్నారా? అన్నది తెలియాలి. ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరు నటిస్తారు? అన్న దానిపైనా ఆసక్తి నెలకొంది. ఓ వైపు సుకుమార్ అండ్ హీరోయిన్ వేటలోనూ బిజీగా ఉంది.



'దాదా ధమాకా'.. బాలయ్య స్వాగ్ లో నర్గీస్ స్టన్నింగ్ గ్లామర్

బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న 'దాదా' సినిమా నుంచి 'దాదా ధమాకా' ఫస్ట్ సింగిల్ విడుదలైంది. తమన్ స్వరపరిచిన ఈ పాటను బాలకృష్ణ, శ్రీ పూర్ణిమ ఆలపించారు. రామజోగయ్య శాస్త్రి



సాహిత్యం, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ ఆకట్టుకుంటున్నాయి. పాటలో బాలయ్యతో పాటు నర్గీస్ ఫక్రీ సందడి చేశారు. డిసెంబర్ 24న 'దాదా' థియేటర్లలో విడుదల కానుంది.నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్ అనగానే మాస్ ఆడియన్స్ లో ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. వీరిద్దరి కలయికలో వస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'దాదా'. ఇప్పటికే ఈ సినిమాపై డీసెంట్ బజ్ ఏర్పడగా, ఇప్పుడు 'దాదా ధమాకా' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. జీ మ్యూజిక్ సౌత్ ద్వారా వచ్చిన ఈ పాట పక్కా పార్టీ మూడ్ లో హైలెట్ అయ్యింది. ఈ పాటకు బాలకృష్ణ పాడడం మరో హైలెట్. సింగర్ రజినీ శ్రీ పూర్ణిమతో కలిసి బాలయ్య ఈ మాస్ నంబర్ ను ఆలపించారు. ముఖ్యంగా మధ్యలో ఆయన పాడిన హిందీ, తెలుగు మిక్స్ ర్యాప్ లైన్స్ అభిమానులకు కిక్కిచ్చేలా ఉన్నాయి. రామజోగయ్య శాస్త్రి అందించిన సాహిత్యంలో 'షహరంతా అదిరిపోనే.. నిదురంతా చెదిరిపోనే' అంటూ మొదలై, 'హే బావలే బావలే.. ఇక్కడున్నోళ్లంతా నాకు సొంత బావలే' అనే హుక్ లైన్ క్యాచీగా కుదిరింది. సంగీత దర్శకుడు తమన్ మరోసారి బాలయ్య సినిమాకు తనదైన హై వోల్టేజ్ బీట్స్ అందించారు. క్లబ్ బ్యాక్ డ్రాప్ కు తగ్గట్లుగా హెవీ డ్రమ్స్, ఎలక్ట్రానిక్ సౌండ్స్ తో పాటను ఎనర్జిటిక్ గా మలిచారు. ఎక్కడా టెంపో తగ్గకుండా సాగే రిథమ్, మధ్యలో వచ్చే ఇంటర్ల్యూడ్స్ పాటకు మంచి ఊపు తెచ్చాయి. థియేటర్లలో మాస్ ఆడియన్స్ కు ఈ బీట్ త్వరగా కనెక్ట్ అయ్యేలా ఉంది. లిరికల్ వీడియోలో చూపించిన విజువల్స్ కలర్ ఫుల్ గా ఉన్నాయి. స్టడెడ్ లెదర్ జాకెట్, బ్లాక్ కళ్లద్దాలతో బాలకృష్ణ స్టైలిష్ గా కనిపిస్తూనే తనదైన మార్క్ స్వాగ్ తో అలరించారు. బాలీవుడ్ బ్యూటీ నర్గీస్ ఫక్రీ గోల్డెన్ అవుట్ ఫిట్ లో గ్లామరస్ గా కనిపిస్తూ డ్యాన్స్ ఫ్లోర్ పై సందడి చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో వీరిద్దరి మధ్య వచ్చే స్టెప్పులు బాగున్నాయి పాట మధ్యలో షూటింగ్ స్పాట్ విజువల్స్ ను కూడా మిక్స్ చేశారు. సెట్ లో దర్శకుడు గోపీచంద్ మలినేని, మైక్ పట్టుకుని తమన్ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కూడా హైలెట్ అయ్యాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రఫీ, ఏఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైన్, నవీన్ నూలి ఎడిటింగ్ పాటకు రిచ్ లుక్ తీసుకొచ్చాయి. రొటీన్ మాస్ పాటలకు భిన్నంగా కాస్త క్లబ్ టచ్ తో 'దాదా ధమాకా' రూపొందింది. బాలయ్య ఎనర్జీ, నర్గీస్ గ్లామర్, తమన్ బీట్స్ తో ఈ ఫస్ట్ సింగిల్ డీసెంట్ గా ఆకట్టుకుంటోంది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 24న 'దాదా' థియేటర్లలో విడుదల కానుంది. మరి ఈ మాస్ యాక్షన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

చిరు షోలోకి సెన్సేషనల్ కాంబినేషన్?

మెగాస్టార్ చిరంజీవి ఒక పక్క బిగ్ స్క్రీన్ పై పలు సినిమాలు చేస్తూనే తనన ఓటిటి రంగప్రవేశం కూడా నెక్ట్ లెవెల్లో ప్లాన్ చేసుకున్నారు. దిగ్గజ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ లో మెగావర్స్ టాక్ షోతో ఆల్రెడీ తన మార్క్ ఎంటర్టైన్మెంట్ ని ప్లాన్ చేసిన చిరు పలు ఎపిసోడ్స్ ని పూర్తి చేశారు. అయితే ఈ సీజన్లో ఆల్రెడీ కొందరు బిగ్ స్టార్స్ పాల్గొనడం కూడా జరిగింది. కానీ ఇప్పుడు ఓ లేటెస్ట్ బజ్ కేజ్రీగా మారింది.లేటెస్ట్ రూమర్స్ ప్రకారం సెన్సేషనల్ కాంబినేషన్ మెగా షోలో సందడి చేస్తారని తెలుస్తుంది. మరి వారెవరో కాదు చిరంజీవికి హార్డ్ కోర్ ఫ్యాన్, పాన్ ఇండియా దర్శకుడు సందీప్ రెడ్డి వంగ అలాగే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లు కలిసి మెగాస్టార్ షోలో కనిపించనున్నట్టుగా ఇప్పుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది కానీ నిజం అయితే సర్వర్లు మరోసారి క్రాష్ అవ్వడం పక్కా అని చెప్పొచ్చు. ఇక దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ 'స్పిరిట్'లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.



Editor, Publiser & Owned by PERIKA ABHILASH, Address: 2-1-243/25/A, AMBEDKAR NAGAR, NALGONDA, TELANGANA-508001.
Printing: KOLANU PRINTERS H. NO: 6-2-1058, PLOT NO. 10, OLD VT COLONY, HYD ROAD, NALGONDA, TELANGANA-508001.